ఏడాకుల చెట్టు అనే ఈ సొగసైన సతతహరిత వృక్షం భారతదేశం అంతా కనిపిస్తుంది. విశాఖపట్నం లో చాల చోట్ల కొంత కాలం క్రితం విరివిగా నాటారు. వీటి వలన జరిగే నష్టం గురించి తెలియక వాటిని నాటారు. ఇవి చాల పెద్ద చెట్లుగా పెరిగిన తరువాత ఈ చెట్ల గురించి అవగాహన కలిగింది. దీని వృక్ష శాస్త్రీయ నామం ఆల్స్టోనియా స్కాలరీస్. ఈ స్కాలరీస్ పేరు ఎలా వచ్చిందంటే, పాఠశాల పిల్లలకు అవసరమయిన చెక్క పలకలను తయారు చేసేందుకు ఈ చెట్టు కలపను ఉపయోగించేవారు. ఆంగ్లంలో దీనిని డెవిల్ ట్రీ అంటారు, అక్టోబరులో ఈ చెట్టు చిన్నని, ఆకుపచ్చని, సువాసన కలిగిన పూలు పూస్తాయి. ఈ చెట్టు అన్ని భాగాలు విషపూరితమైనవిగా పరిగణిస్తారు. ఈ చెక్కను సాధారణంగా ప్యాకింగ్ బాక్సుల, నల్లబల్లల తయారీలో ఉపయోగిస్తారు. తెలియక చేస్తున్న చిన్న చిన్న నిర్లక్ష్యాలకు పడే భారీ జరిమానాకు బలయ్యేదీ మనమే.

*మన పరిసరాలలో కాలుష్యాన్ని నియంత్రించడానికి చిట్కాలు:*

1. మన ఇంట్లో ఉండే అస్థిర సేంద్రియ సమ్మేళనాలు (VOC), వస్తువులను శుభ్ర పరిచే (Cleaning) రసాయనాల నుండి వస్తాయి. ఉదాహరణకు, శుభ్ర పరిచే ప్రోడక్ట్స్ లలో లిమోనెన్ ఉంటుంది, ఇది ఇంట్లో సహజంగా ఉండే ఓజోన్‌తో చర్య ద్వారా ఫార్మాల్డిహైడ్ ఏర్పడేలా చేస్తుంది.
2. తివాచీలు, Upholstery, దుమ్ము, పెంపుడు జంతువుల జుట్టు నుండి ఇంటి వాతావరణాన్ని శుభ్రంగా ఉంచండి.
3. ఆహార పదార్థాలను వేయించడం వల్ల నలుసు కాలుష్యం వస్తుంది, ముఖ్యంగా గ్యాస్ స్టవ్‌లపై, NO2 వాయు కాలుష్య కారకాలతో కలిసి ఉంటుంది. వంట చేసేటప్పుడు తగిన వెంటిలేషన్ ఉండేలా చూసుకోవాలి.
4. చెత్తకు డెస్ట్‌బిన్ ను వాడాలి.
5. ప్లాస్టిక్ పదార్థాలను ఉపయోగించడం మానుకోవాలి. కాగితం సంచులు ప్రత్యామ్నాయ పరిష్కారం.
6. పీస్ లిల్లీ, గెర్బెరా డైసీ, ఇంగ్లీష్ ఐవీ వంటి మొక్కలను పెంచుకోవాలి, ఇవి గాలి నుండి కార్బన్ మోనాక్సైడ్‌ను తొలగించడంలో సహాయపడతాయి.



..... దోల నరసింహ మూర్తి, (SA Eng)
GVMC MVDM ఉన్నత పాఠశాలల,
విశాఖపట్నం.

## డైట్ లో పనస మొక్కను నాటిన జిల్లా సైన్సు ఉపాధ్యాయులు



జిల్లా విద్య శిక్షణ సంస్థలో నవంబర్ 6, 7 తేదీల్లో జరిగిన స్కూల్ కాంప్లెక్స్ రిసోర్స్ పర్సనల్ జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమంలో సైన్స్ విభాగానికి చెందిన కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ లందరూ డైట్ లో ఒక 'పనస మొక్క'ను నాటి పర్యావరణ పరిరక్షణ విశిష్టతపై తమ ప్రత్యేకతను చాటుకున్నారు. సైన్సు కీ రిసోర్సు పర్సన్ గిరి వర ప్రసాద్, కాంప్లెక్స్ రిసోర్సు పర్సన్ వెంకటేశ్వరరావు, విశ్వేశ్వరరావు తదితరులతో పాటు రాష్ట్ర రిసోర్సు పర్సన్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల హక్కుల పై అవగాహన సదస్సు




నవంబర్ 22 వ తేదీన జాతీయ వినియోగదారుల వారోత్సవాలు సందర్భంగా విశాఖపట్నం జిల్లా వినియోగదారుల హక్కుల కౌన్సిల్ సభ్యులు జిల్లా విద్యా శిక్షణా సంస్థ, భీమునిపట్నం నందు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డైట్ వైస్ ప్రిన్సిపాల్ గొట్టేటి రవి మాట్లాడుతూ ప్రతి మానవుడు వినియోగదారుడు అని తాను వినియోగిస్తున్న వస్తువులు మరియు సేవలు యొక్క నాణ్యత పై మరియు ఆ వస్తువు అందించిన వర్తకుల సేవలపై అవగాహన కలిగి ఉండాలని సేవా లోపాలు జరిగినప్పుడు తీసుకొనవలసిన చర్యల గురించి కొనుగోలు చేసేటప్పుడు వినియోగదారుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వక్తలు వివరిస్తారని, ఇవన్నీ తెలుసుకుని అవగాహన చేసుకుని చైతన్యం కలిగిన వినియోగదారునిగా వ్యవహరించాలని చాత్రోపాధ్యాయులను కోరారు. వినియోగదారులు తమ హక్కులపై అవగాహన లేనినాడు తరచూ మోసపోతూ ఉంటారని జిల్లా వినియోగదారుల ఫోరం సభ్యురాలు న్యాయవాది టి. వెంకట లక్ష్మి అన్నారు. చిన్న మొత్తమే కదా అని అశ్రద్ధ వహించి వదిలేయడం వల్ల దీర్ఘకాలంలో అది ఎక్కువ నష్టంగా పరిగణిస్తుంది అని అన్నారు. సొమ్ము చెల్లించి పొందే వారి వినియోగదారులని వారికి తగిన నాణ్యత కలిగిన సేవలు అందవలసి ఉందని అది లోపించినాడు తప్పనిసరిగా వాటిని తిరిగి పొందవలసిన హక్కు వినియోగదారు కూడా కలిగి ఉన్నాడని వీటిపై అవగాహన లేకపోవడం వల్లే అనేకులు నష్టపోతున్నారని అన్నారు. అందుచేత తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అనంతరం భీమునిపట్నం మున్సిఫ్ కోర్టు న్యాయవాది శ్రీ పార్వతీశం మాట్లాడుతూ వినియోగదారుల హక్కులు తెలుసుకోనిననాడు వాటిని సాధించడానికి న్యాయస్థానాలను వినియోగదారుల ఫోరంను సంప్రదించవచ్చని, వారు ఇష్టంగా సేవలు అందిస్తారని, న్యాయ సహాయం పొందడం మరింత సులువు అయిందని అంటూ అనేకమంది వినియోగదారుల విజయాలను వాటికి సంబంధించిన వాజ్యాలను గురించి సోదాహరణంగా వివరించారు. వినియోగదారుల కౌన్సిల్ సాంస్కృతిక విభాగ సభ్యుడు శ్రీ పి.ఎస్. ప్రసాద రాజు మాట్లాడుతూ విద్యార్థులు వినియోగదారుల హక్కుల పట్ల చైతన్యం కలిగి ఉండాలని అన్నారు. డైట్ ప్రథమ సంవత్సర చాత్రోపాధ్యాయుడు రఘునందన రావు మాట్లాడుతూ ఈ సదస్సు తమకు వినియోగదారుల హక్కులపై మంచి అవగాహన తీసుకువచ్చిందని, విద్యార్థులు కూడా హక్కులు పొందవచ్చని అన్నారు. వివిధ వస్తువుల సేవల పొందడంలో వినియోగదారుడు నష్టపోతున్న విధానాన్ని ఆపై పొందవలసిన చైతన్యాన్ని గురించి పాట రూపంలో శ్రావ్యంగా వినిపించారు. కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీమతి యమ్. మహాలక్ష్మి, శ్రీ సోమయాజులు, శ్రీమతి మాధవి, శ్రీ త్రినాధ రావు తదితరులు పాల్గొన్నారు




ఆంధ్రప్రదేశ్ పాఠశాలల్లో కౌమారదశ లో ఉన్న విద్యార్థుల్లో రక్తహీనత నివారణ కోసం చేస్తున్న విశేషమైన సేవలకు గాను జాతీయ స్థాయిలో ప్రథమ బహుమతిని రాష్ట్ర విద్యాశాఖ పొందింది. విద్యార్థుల్లో రక్తహీనతను తగ్గించేందుకు చిక్కి, కోడిగుడ్డు, రాగి జావా వంటి పోషకాహారం అందించి పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుందని కేంద్ర స్త్రీ శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ ప్రశంసించింది. దేశంలో అదో అద్భుతమైన కార్యక్రమంగా ప్రకటించింది. ఈ సందర్భంగా ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ పాఠశాల ఆరోగ్య కార్యక్రమం నోడల్ అధికారి డాక్టర్ పి. హేమారాణి ఈ అవార్డును కేంద్ర స్త్రీ శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ జోయ అలీ రిజ్వి చేతుల మీదుగా నవంబర్ 22 న అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యాశాఖ అధికారులు డాక్టర్ P. హేమారాణిని అభినందించారు.




Did you know that English doesn't use grammatical genders? Old English had grammatical gender, but modern English does not. The book **"Gender Shifts in the History of English"** explains how English lost its grammatical gender system over time.

The alphabets we are using present are basically Latin alphabet. The Latin or Roman alphabet originally came from the Etruscan alphabet. English used to have 29 letters instead of the current 26. The English alphabet has actually gotten smaller over the years!

The alphabet **"H"** is the most controversial letter in English language.

You can blame confusing English spelling on a gentleman named **William Caxton**.

The shortest complete sentence is "Go!", "Queueing" is the only word with five consecutive vowels. In the world's third most spoken language.

English is one of the most studied languages in the world!


The Global Language Monitor. Currently, they claim there are 1,405,366 words in the language, after June 10, 2009, having announced the 1,000,000th word. This means that 45,366 words have been added to the language in the past approximately 10 years, or about 4536 words per year. That's approximately twelve words per day…,"

The most common letter in English is "e". According to Readers Digest, "In an analysis of all 240,000 entries in the Concise Oxford English Dictionary, OED editors found that the letter E appears in approximately 14% of all words in the common English vocabulary, about 6,000 more words than the runner-up letter, A. In computers E is the most struck letter on your keyboard, and the second most popular key after the space bar.

The most common consonant in English? R, followed by T.

Some English words exist only in plural form. Can you name any?

Glasses (spectacles)
Binoculars
Scissors
Shears
Tongs
Jeans
Pants
Pajamas



The combination **"ough"** can be pronounced in 10 different ways. The following sentence contains them all: "A rough-coated, dough-faced, thoughtful ploughman strode through the streets of Scarborough; after falling into a slough, he coughed and hiccoughed."

Over the centuries, spelling in the English language was inconsistent, causing the pronunciation of vowels (and even some consonants) to dramatically change.

If you write out all the numbers (i.e., one, two, three…), you will not use the letter "b" until the word "billion." You can also spell every number up to "1000" without using the letter "a."

More people in the world have learned English as a second language than there are native English speakers.

The British Council says that there are 750 million English as a foreign language (EFL) speaker and 375 million English as a second language (ESL) learners (EFL = use the language occasionally. ESL = use the language daily).

The longest word you can make using only four letters is "senseless." The letters B, A, and N can spell BANANA, which is six letters long, and the letters S, E, and D can spell SEEDED, which is six letters long.

The longest words with no repeated letters are "dermatoglyphics," "misconjugatedly," and "uncopyrightables" (but we're probably not going to use any of those words in a sentence anytime soon!).

The most complex word in the English language is "run."

English is not the official language of the United States.

Many multilingual countries promote an official language, but the US has never done so with English. In fact, the US has no official language from a federal level.

English language itself would not be the same without Shakespeare? Shakespeare invented over 1,700 words. His contribution was immense.

A major uniqueness of Arabic language lies in its richness. While English, French, and Russian languages have around 500,000 words, 150,000 words, and 130,000 words in its vocabulary respectively, Arabic language has 12,3 million words in its own, making it the richest language in vocabulary.

Psychologists at the University of Illinois found that Spanish is the happiest language. English and Portuguese follow the top ten most happy languages.

According to the Engco Forecasting Model explained above, the 5 most spoken languages in 2050 will be Mandarin, Spanish, English, Hindi and Arabic.

Mandarin. Mandarin is likely to be the most spoken language in 2050 because of its vast number of speakers. studies have found that Japanese is the fastest recorded language.

**Ziad Fazah**, born in Liberia, brought up in Beirut and now living in Brazil, claims to be the world's greatest living polyglot, speaking a total of 59 world languages.

Adam spoke the Hebrew language because the names he gives Eve – Isha and Chava – only make sense in Hebrew.

Originated from Sanskrit, Bengali has been ranked the sweetest of all languages in the world.

Do you know that there are approximately 7,000 languages spoken in the world today?

The only word in English "**Swims"** will be swims even when turned upside down. There is no other word that exists in any language.

The word "girl" was not initially used to refer to a specific gender. It used to mean "child" or "young person" regardless of gender.

**'Hangry'** is a word that combines 'hungry' and 'angry', describing the feeling of being irritated as a result of hunger. Hangry was added to the Oxford English Dictionary in January 2018.

English will continue to play an important role, increasingly doing so alongside other languages to provide rich linguistic opportunities for learners all over the world. There is a strong connection between the desire to learn English and the need for teachers, even when new technologies are considered.



***SURYA PRAKASH SUSARLA, SA Eng.***
***ZPHS, Kothapeta, Yelamanchili,***
***Anakapalli District.***




## ప్రపంచ నేల దినోత్సవం

మనం జీవించేందుకు నేల కావాలి. ఆహారం పండేందుకు నేల కావాలి. నేల లేనిదే మనం లేము. అలాంటి నేలకు మనం తగిన ప్రాధాన్యం ఇస్తున్నామా? నేలను పట్టించుకుంటున్నామా అన్నది నేటి ప్రశ్న. ప్రపంచమంతా ఇదే పరిస్థితి. మనుషులు నేల నుంచి అన్నీ పొందుతున్నారు. కానీ ఆ నేలను నాశనం చేస్తున్నారు. భూ కాలుష్యం, పురుగుమందులు, యుద్ధాలు ఇలా ఎన్నో అంశాలు నేలను పనికిరాకుండా చేస్తున్నాయి. కూర్చున్న కొమ్మనే నరుక్కోవడం అంటే ఇదే కదా. వ్యవసాయ భూమి తరుగుతోంది, రైతులు తగ్గుతున్నారు, ఆహారం తినేవారు మాత్రం పెరుగుతూనే ఉన్నారు. ఈ సమస్యల్ని ప్రస్తావించేందుకు ఉన్నదే ప్రపంచ నేల దినోత్సవం. కొనియాడండి, చర్చించండి, నేలను కాపాడుకోవడం కోసం కృషి చేయండి.




భారతీయ సంస్కృతి భిన్నత్వంలో ఏకత్వం సాధించేందుకు భాష తోడ్పడుతుందని డైట్ ప్రిన్సిపాల్ శ్రీ ఎల్.సుధాకర్  భారతియ భాష ఉత్సవ్ కార్యక్రమంలో అన్నారు. కేంద్ర విద్య మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న సి.సి.ఆర్.టి. ఈ లక్ష్యంతో పనిచేస్తుందని అన్నారు.



అనంతరం డైట్ వైస్ ప్రిన్సిపాల్ గొట్టేటి రవి మాట్లాడుతూ భారతీయ భాషల మాధుర్యాన్ని అందరూ రుచి చూడాలని, ఇతర భాషలపై మక్కువ  పెంచుకోవాలని అన్నారు. ఆధునిక తమిళ కవిత్వానికి మార్గదర్శి, సంఘసంస్కర్త, స్వాతంత్ర సమరయోధుడు అయిన తమిళ కవి సుబ్రహ్మణ్య భారతి సంస్మరణార్థం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న



"భారతీయ భాష ఉత్సవాలలో" భాగంగా జిల్లా విద్యా శిక్షణ సంస్థ లో 7 వ వారం కార్యాక్రమం లో అంకెలు, గణిత అంశాలను తెలుగేతర భాషలలో పలకడాన్ని, పది వరకు అంకెలను చాత్రోపాధ్యాయులు పలకడం ప్రదర్శించారు. 8 వ వారకార్యక్రమం లో నవంబరు 20 వ తేదిన ఛాత్రోపాధ్యాయులు భారతీయ భాషలలో తమ టాలెంట్ ను ప్రదర్శించారు. వివిధ భాషలలో గీతాలు ఆలపించారు.  వివిధ భాషలలో గల పాపులర్ డైలాగులు వినిపించి తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. 9 వ వారం కార్యక్రమం  "భారతీయ బాషలలో నా ఆలోచనలు" కార్యక్రమాన్ని తెలుగు



అధ్యాపకురాలు ఎం. మహాలక్ష్మి అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ దక్షిణ భారతీయ కవులను కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా గుర్తించి గౌరవిస్తుందని అందుచేత వివిధ భాషల్లోన గల కవుల గురించి తెలుసుకోవడంతో పాటు వారి రచనలను ఆస్వాదించాలని అన్నారు. సుబ్రహ్మణ్య భారతి జన్మదినమైన డిసెంబరు 11 వరకు భారతీయ భాషా ఉత్సవాలు జరుగుతాయని తెలియజేశారు.  ప్రతి ఒక్కరూ తమ ఆలోచనలను వేర్వేరు భాషలలో పంచుకోవడం అనేది ఒక నూతన అనుభూతిని మిగులుస్తుందని తెలియజేశారు.



ఈ సందర్భంగా విద్యార్థులు నవంబరు చివరి వారంలో తమ ఆలోచనలను ఒక్కో వాక్యంలో తెలుగుతో పాటు వివిధ భారతీయ భాషలయిన తమిళ్, కన్నడ, పంజాబీ, గుజరాతీ, మళయాలం, మరాఠీ, హిందీ తదితర భాషలలో వ్యక్తపరుస్తూ మాట్లాడారు.  వాటిని చార్టులపై వ్రాసి ప్రదర్శంచారు. కార్యక్రమంలో అధ్యాపకులు సి. ఏ. సోమయాజులు, జె. మాధవి, సారిపల్లి త్రినాధరావు తదితరులు పాల్గొన్నారు.



*R. Shyamala,*
*II Yr. Student Teacher*




# జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం

సహజ వనరుల లభ్యత తగ్గుముఖం పడుతున్న వేళ దేశార్థిక ప్రగతికి ప్రధాన మూలమైన ఇంధనాన్ని ఆదా చేయాలని కేంద్రం అనేక చర్యలను చేపడుతోంది. ఇందులో భాగంగా ఏటా డిసెంబర్ 14 న జాతీయ ఇంధన ఆదా/ పరిరక్షణ దినోత్సవాన్ని (National Energy Conversation Day) జరుపుతోంది. ఇంధన పొదుపులో భారతదేశ సహకారాన్ని, తక్కువ ఎనర్జీ వినియోగించే దేశంగా మార్చేందుకు చేపడుతున్న చర్యలను తెలియజేసేందుకు జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవాన్ని బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ (బీఈఈ) సంస్థ పాటిస్తుంది. కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో బీఈఈ పనిచేస్తుంటుంది.

2001 లో ఇంధన సామర్థ్య సంస్థ (B.E.E) భారతదేశ ఇంధన పరిరక్షణ చట్టాన్ని అమలు చేసింది. బీ.ఈ.ఈ. అనేది ఇంధన వినియోగాన్ని తగ్గించడానికి విధానాలు, వ్యూహాల అభివృద్ధిలో భారత ప్రభుత్వానికి సహాయపడే ఒక రాజ్యాంగ సంస్థ. ఇంధనం వృథాగా పోకుండా ఉండాలంటే పాటించాల్సిన స్ట్రాటజీలను బీఈఈ ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు తెలియజేస్తూ ఉంటుంది. ప్రతి సంవత్సరం ఈ రోజున దేశవ్యాప్తంగా ఇంధన ఆదా గురించి చర్చలు, సమావేశాలు, డిబేట్లు, వర్క్‌షాప్‌లు, పోటీలు మొదలైన ఈవెంట్‌లు పెద్ద సంఖ్యలో జరుగుతాయి.

ఇంధన సామర్థ్యం, గ్రీన్ ఎనర్జీ పట్ల ప్రజలలో అవగాహన కల్పించడానికి డిసెంబర్ 14 వ తేదీని బీఈఈ ఉపయోగించుకుంటుంది. ప్రజలు ఇంధన స్పృహతో ఉండాలని, పరిసరాలలో అప్రమత్తంగా ఉండటం ద్వారా ఇంధనాన్ని పొదుపును చేయాలని బ్యూరో విజ్ఞప్తి చేస్తుంది.

భారతదేశంలో 2001లో ఇందన పొదుపు చట్టం లేదా ఎనర్జీ కన్జర్వేషన్ యాక్ట్‌ను అమలు చేసింది. ఈ చట్టం ఇంధనం పొదుపు, ఇంధన సామర్థ్యం ప్రాముఖ్యత గురించి సాధారణ ప్రజలలో అవగాహన పెంచుతుంది. ఇంధన సామర్థ్యం, పొదుపులో భారతదేశం సాధించిన విజయాలను సామాన్య ప్రజానీకానికి ప్రదర్శించడమనేది కూడా ఈ దినోత్సవం పెట్టుకున్న మరొక లక్ష్యం. ఎనర్జీ కన్జర్వేషన్ అంటే అందుబాటులో ఉన్న వనరులను తెలివిగా ఉపయోగించడం లేదా సమర్థవంతమైన పద్ధతుల ద్వారా ఇంధన వృథాను నిరోధించడం. మొత్తం దేశంలో చర్చలు, సమావేశాలు, డిబేట్లు, వర్క్‌షాప్‌లు, పోటీలు వంటి అనేక కార్యక్రమాలను నిర్వహించడం, ఇంధన ఆదా ప్రక్రియను ప్రోత్సహించడం ఈ జాతీయ దినోత్సవ ముఖ్య లక్ష్యం.

*నేషనల్ ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డు:*

ఇంధన వినియోగం, ఆదా లక్ష్యాలను సాధించినందుకు సంస్థలు, పారిశ్రామిక యూనిట్లను గుర్తించడానికి జాతీయ ఇంధన పరిరక్షణ అవార్డును అందిస్తారు. డిసెంబర్ 14 నే పురస్కారాల ప్రధానం జరుగుతుంది. ఈ అవార్డులను ఇవ్వడం 1991 లో ప్రారంభించారు. పరిశ్రమలు, భవనాలు, రవాణా సంస్థలు, ఉపకరణాల రంగాలకు భారత ప్రభుత్వంలోని ప్రముఖులు వార్షిక అవార్డులను అందిస్తారు. న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో ఈ అవార్డుల కార్యక్రమం జరుగుతుంది. ఇంధనాలు వృథా వల్ల డబ్బు ఖర్చుకావడమే కాకుండా, ఇంధనానికే షార్టేజ్ వచ్చే ప్రమాదం కూడా ఉంది. ఇంధన పొదుపు పర్యావరణ పరిరక్షణకు అవసరం.

ఈ రంగానికి ప్రత్యేకత కల్పిస్తూ మొత్తం ప్రణాళికలో 30 శాతం ఈ రంగానికే కేటాయించబడింది. ఆర్థిక రంగంలో సరళీకృత విధానాల ద్వారా ఇంధనం డిమాండ్ అధికమైంది. ఈ డిమాండ్, సప్లై మధ్య సమన్వయం కోసం తీసుకున్న వివిధ రకాల వ్యూహాలతో ఇంధనాన్ని పరిరక్షించడమే తక్షణ కర్తవ్యంగా మారింది.

ఇంధనాలు అమూల్యమైనవి. వాటిని కాపాడుకోవడం మనందరి బాధ్యత. వాతావరణ కాలుష్యం పెరగడం, ఇంధనాలను ఖర్చుపెట్టడంవల్ల మొక్కలు, జంతువులు, ఇతర సహజ వనరులన్నీ దెబ్బతింటాయి. చెట్లు, జంతువులే లేకపోతే

మానవ మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుంది. నదీనదాలు ఎండిపోవడం, ఓజోన్ పొరకు మరింత చిల్లులు పడటం లాంటి అనర్థాలతో పాటు వాతావరణ కాలుష్యం అతివృష్టి, అనావృష్టి, భూకంపాలు, మితిమీరిన ఎండలు లాంటి ప్రమాదాలు, ప్రకృతి వైపరీత్యాలన్నిటికీ కారణమౌతుంది. కనుక, ఎలా చూసినా ఇంధనాన్ని పొదుపు చేయడం మన కనీస కర్తవ్యం.

భారతదేశం 1.3 బిలియన్లకు పైగా జనాభా కలిగిన భారీ దేశం. జనాభాలో ఇంత పెద్ద భాగానికి వసతి కల్పించడం అంటే వాతావరణ మార్పులకు పెద్ద మొత్తంలో బాధ్యత వహించాల్సింది ప్రజలే.

పిల్లలే మన భవిష్యత్తు, వారి భవిష్యత్తును మెరుగుపరచుకోవడానికి శక్తి పొదుపుపై పిల్లల్లో అవగాహన రావాలి. నీటిని పదే పదే వృధాగా పోనీయకూడదని, విద్యుత్ ని, ఇందనాన్ని వినియోగించడంలో పొదుపు చేయడంపై అవగాహన చిన్నతనం నుంచే రావాలి. శక్తి పరిరక్షణలో పిల్లలైనా, వృద్ధులైనా ప్రతి వయసుల వారికీ శక్తిని ఆదా చేయడం మీద అవగాహన అవసరం.



*.....Shek Allauddin Gr. II HM,*
*ZPHS, K. Venkatapuram,*
*Kotauratla md, Anakapalli dt.*




మానవ హక్కులు అనేవి వ్యక్తి ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కుల కోసం ఉద్దేశించినవి. ప్రపంచంలో పౌర, రాజకీయ హక్కులకు సంబంధించి అంతర్జాతీయ ఒప్పందంపై అవగాహన కల్పించడానికి 1948 నుంచి ఏటా డిసెంబర్ 10 న 'అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం' నిర్వహించుకుంటున్నాం. అయితే, 1945 లో రెండో ప్రపంచ యుద్ధం ముగిసిన తర్వాతే మానవ హక్కుల దినోత్సవం జరపాలన్న ఆలోచన వచ్చింది. శాంతి నెలకొల్పాలన్న ఆకాంక్ష కూడా ఈ ప్రకటనలో ఇమిడి ఉంది. ప్రపంచ యుద్ధం తర్వాత అనేక సోషలిస్టు ప్రజాస్వామ్య దేశాల ఆవిష్కరణ జరిగింది. అయినా వివిధ దేశాల లోపల బయట కూడా మానవ హక్కుల 'హననం' జరుగుతూనే ఉంది. శాస్త్ర, సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందిన ఈ ఆధునిక యుగంలోనూ నిరంకుశ పాలకులు, ప్రభుత్వాలు తమ ప్రజల మానవ హక్కులను హరించడం పరిపాటిగా మారింది. ఈ దురాగతాలను అరికట్టి మానవ హక్కుల రక్షణకు 1948 డిసెంబరు 10 న ఐక్యరాజ్య సమితి సార్వజనీన మానవ హక్కుల ప్రకటనను ఆమోదించింది. భారత స్వాతంత్ర్య సమర యోధుడు డాక్టర్ హన్స్ జీవరాజ్ మెహతాతో పాటు వివిధ దేశాలు, సైద్ధాంతిక భావ జాలాలకు చెందిన మేధావులంతా కలిసి ఈ ప్రకటనను రూపొందించారు. అప్పటి నుంచి ఏటా డిసెంబరు 10 ప్రపంచవ్యాప్తంగా మానవ హక్కుల దినోత్సవం జరుపుకుంటున్నాం. ప్రతి ఏటా ఓ అంశాన్ని ప్రాధాన్యంగా తీసుకుని మానవహక్కుల దినోత్సవాన్ని ఐరాస నిర్వహిస్తోంది. ఈ ఏడాది 'అందరికీ గౌరవం, స్వేచ్ఛ, న్యాయం' అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని జరుపుకోనున్నారు. హక్కుల రక్షణకు పునాదిగా ఐరాస ప్రకటన ఐరాస మానవ హక్కుల ప్రకటన భారత్ సహా పలు దేశాల రాజ్యాంగాలకు స్ఫూర్తినిస్తోంది. ఐరాసలోని సభ్యదేశాల పౌర, సామాజిక, రాజకీయ, సాంస్కృతిక, మతపరమైన హక్కుల రక్షణకు; అంతర్జాతీయ అవగాహన ఒప్పందాలు కుదుర్చుకోవడానికి ఈ ప్రకటన పునాదిగా ఉపయోగపడింది. 'అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం'పై అన్ని సభ్య దేశాలను, సంస్థలను ఆహ్వానించి సాధారణ సభ 423 (ఐ) తీర్మానానికి ఆమోదం తెలిపింది. అప్పటి నుంచి అన్ని దేశాలూ డిసెంబర్ 10 న మానవ హక్కుల దినోత్సవం పాటించడం ఆనవాయితీగా వస్తోంది. 1993 లో మానవ హక్కుల అభివృద్ధి, పరిరక్షణ కోసం ఒక హైకమిషనర్‌ను ఐరాస నియమించింది. మానవ హక్కులు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలకు సంబంధించిన అంశమే మాత్రమే కాదు.. సార్వత్రిక, సమసమాజ శైలికి చెందినవి. అటువంటి హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. మానవ హక్కుల ఉద్యమం 1970 వ దశకంలో పశ్చిమ

ఐరోపాలోని మాజీ సమాజవాదులు ముఖ్యంగా ఐరాస, లాటిన్ అమెరికాల సహకారంతో ప్రారంభమైంది. ప్రభుత్వాలు, పాలకులు నిరంకుశ ధోరణితో ఉన్నప్పుడే ఈ ఉద్యమాలు ప్రారంభమవుతాయి.

భారత్‌లో మానవ హక్కుల పరిరక్షణ చట్టాన్ని 1993 లో ఆమోదించారు. నాటి ప్రధాని పీవీ నరసింహారావు 1993 అక్టోబర్ 12 న మానవ హక్కుల కమిషన్‌ను ఏర్పాటు చేశారు. ఈ కమిషన్ చట్టబద్ధమైన, స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థే అయినా రాజ్యాంగ బద్ధతలేదు. ఆ తర్వాత ఈ చట్టాన్ని 2006 లో సవరించి కొన్ని మార్పులు చేశారు. మానవుడు తన మనుగడను సక్రమంగా సాగించడానికి అనేక హక్కులు తోడ్పడతాయి. మానవుడి జీవనాభివృద్ధికి ఈ హక్కులు దోహద పడతాయి. మానవ హక్కుల పరిరక్షణకు సంబంధిత కమిషన్ బాధ్యత వహిస్తుంది.

***విశ్వమానవ హక్కుల ప్రకటన :***

భూమిపై పుట్టిన ప్రతి మనిషికి స్వతంత్రంగా జీవించేందుకు కొన్ని హక్కులు ఉంటాయి. కానీ అనేక సందర్భాల్లో ఆ హక్కులను ఎవరూ గౌరవించడం లేదు. సాటి మనిషిని మనిషిగా కూడా చూడటం లేదు. కొన్ని సందర్భాల్లో సమాజం కూడా ఈ హక్కులను హరిస్తోంది. పరువుహత్య, జాతి వివక్ష హత్య, అత్యాచార ఘటనలు.. ఇలా అనేకరకాల వార్తలు రోజూ మనం చూస్తునే ఉన్నారు. కొంతమంది ఇంకా జాతి, భాష, కులమతాల జాఢ్యాన్ని పట్టుకుని వేలాడుతున్నారు. వీటి కారణంగానే మానవ విలువలు అడుగంటిపోతున్నాయి. కొంతమంది సంఘసంస్కర్తల కృషి ఫలితంగా మానవ హక్కులు ఉద్భవించాయి. మనుషుల జీవితాల కు తగిన భద్రత కల్పించేందుకు 1948 డిసెంబర్ 10 న ఐక్యరాజ్యసమితి 'విశ్వమానవ హక్కుల ప్రకటన' చేసింది. సమాజంలోని కొందరు ఉన్నత వర్గీయులు మిగతా వారికన్నా తాము ఎంతో అధికులమనే దురహంకారం, ఆభిజా త్యాలను కలిగి ఉండటం మానవ హక్కుల ఉల్లంఘనకు దారితీస్తోంది. ఈ ఆధిపత్య వాదమే- బానిసత్వం, అస్పృశ్యత, జాతి, లింగ, మత, భాషాపరమైన అమానుషాలకు కారణమవుతోంది. 1857లో 'డ్రెడ్ స్కాట్ వర్సెస్ శాండ్ ఫోర్డ్' కేసులో అమెరికా సుప్రీం కోర్టు అక్కడి నల్లజాతీయులు దేశ పౌరులు కారని తీర్పు చెప్పిందంటే... వారి నరానరాన జాత్యహంకారం ఎంతగా జీర్ణించుకుపోయిందో అర్థం చేసుకోవచ్చు. తరవాత 1886 లో అదే కోర్టు అమెరికా కంపెనీలకు దేశ పౌరసత్వం కల్పించింది. అమెరికాలో నల్లజాతీయుల కంటే ముందుగా కంపెనీలకు పౌరసత్వ హక్కులు లభించడం గమనార్హం. మనుషులకన్నా కంపెనీలే అధికమంటున్న ఆ తీర్పు కంటే దారుణం మరొకటి ఉండదు. ఇటువంటి దురాగతాలను నివారించడానికి ఐరాస మానవ హక్కుల ప్రకటన మనుషులంతా సమానులేనని ఉద్ఘాటించింది. మానవ హక్కులు ప్రాథమిక హక్కులే. వాటిని ఎవరూ హరించలేరు. ప్రజాప్రయోజనాల కోసం ఎంతో అవసరమైతే తప్ప ప్రభుత్వాలూ వాటిని సస్పెండ్ చేయలేవు. ఈ ప్రకటన ప్రధాన ఉద్దేశం ప్రతి ఒక్కరూ ఏ విధమైన వివక్ష లేకుండా ప్రశాంతంగా జీవించాలి. జాతి, మత, రాజకీయ, వ్యక్తిగత కారణాలతో ప్రజలు ఇబ్బందులకు గురి కారాదు.

***మానవహక్కుల ప్రధాన లక్ష్యాలు...***

1. జాతి, వర్ణ, లింగ, కుల, మత, రాజకీయ, ఇతర కారణాలతో వివక్ష లేని జీవనం.
2. చిత్రహింసలు, క్రూరత్వం నుంచి బయటపడటం.
3. వెట్టిచాకిరీ, బానిసత్వం వంటి దురాచారాల నుంచి రక్షణ.
4. నిర్బంధం లేని జీవన విధానం.
5. స్వేచ్ఛగా స్వదేశంలో, విదేశాలలో పర్యటించే హక్కు.
6. సురక్షిత ప్రాంతాలలో జీవించే హక్కు.
7. బలవంతపు పనుల నుంచి విముక్తి.
8. విద్యా హక్కు ద్వారా పిల్లలకు స్వేచ్ఛ.
9. భావప్రకటన, స్వాతంత్ర్యపు హక్కు.
10. ఏ మతాన్నైనా స్వీకరించే హక్కు.

ఇలాంటి వాటిని ఎవరైనా ఉల్లంఘించి ఇబ్బందులకు గురి చేసినపుడు బాధితులు ప్రత్యేక కోర్టులు, మానవ హక్కుల కమిషన్‌లను ఆశ్రయించవచ్చు. రాజ్యాంగంలోని నియమ నిబంధనలు మానవ హక్కుల పరిరక్షణకు దోహదపడుతాయి.



*... Trinadha Rao Saripalli,*
*Lecturer,*
*Govt. DIET, Bheemunipatnam.*



నవంబరు 30 న విజయవాడలో జరిగిన బాలల సైన్సు కాంగ్రెస్ పోటీలలో విశాఖపట్నం మహా నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల, ప్రకాశరావు పేట కు చెందిన విద్యార్థి ఆర్. భరద్వాజ్ తయారుచేసిన 'Human made Oxygen by Electrolysis Process' ప్రాజెక్ట్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయినది. ఈ సందర్భంగా SCERT డైరెక్టర్ డా. ప్రతాప రెడ్డి గారు మరియు పలువురు రాష్ట్ర విద్య శాఖ అధికారులు భరద్వాజ్ ను, గైడ్ టీచర్ శ్రీమతి జి. వెంకటలక్ష్మి ని అభినందించారు.






# యూనిసెఫ్ దినోత్సవం

డిశెంబరు 11

జీవితంలో ఒక సముచిత అవకాశాన్ని పొందే హక్కు ప్రతి చిన్నారికి ఉన్నది. అందుకే UNICEF ఉన్నది. ఆరోగ్య సంరక్షణా సౌకర్యాల మీద మరియు అతిసారం, న్యుమోనియా వంటి నివారించదగిన వ్యాధుల మీద అవగాహన లోపించిన కారణంగా భారతదేశంలో ప్రతి నిమిషానికి ఒక నవజాత శిశువు మరణిస్తున్నది. దేశ వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులలోని ప్రత్యేక నవజాత శిశు సంరక్షణా కేంద్రాల (ఎస్ఎన్‌సియులు)లో మరింత మంది చిన్నారులు చేరేలా నిర్ధారించు కునేందుకు ప్రభుత్వంతో కలిసి UNICEF కృషి చేస్తున్నది. ప్రత్యేకించబడిన సంరక్షణ మరియు చికిత్స అందకపోతే కోలుకోలేనంత అస్వస్థత తో ఉన్న ఎంతోమంది నవజాత శిశువులకు చికిత్స అందించేందుకు ఈ కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి. ప్రతి సంవత్సరం, డిసెంబరు 11 న UNICEF డే జరుపుకుంటారు, పిల్లల జీవితాలను రక్షించడం ద్వారా వారి కోరికలను నెరవేర్చడంలో వారికి సహాయం చేయడం గురించి అవగాహన పెంచడానికి. రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో పిల్లల ఆరోగ్యం, పోషకాహారం, విద్య మరియు సంక్షేమం కోసం ఈ రోజు సహాయం అందిస్తుంది. UNICEF పేరు తదనంతరం యునైటెడ్ నేషన్స్ ఇంటర్నేషనల్ చిల్డ్రన్స్ ఎమర్జెన్సీ ఫండ్ నుండి యునైటెడ్ నేషన్స్ చిల్డ్రన్స్ ఫండ్‌గా మార్చబడింది, అయితే ఇది మునుపటి శీర్షిక ఆధారంగా ప్రసిద్ధ ఎక్రోనిం ద్వారా పిలువ బడుతుంది.

గత రెండేళ్ళలో కోవిడ్ మహమ్మారి వల్ల ఎదురైన ఆటంకాలు మరియు అభ్యాస నష్టాల నుండి పిల్లలు కోలుకోవడంలో సహాయ పడడంలో పై చేయి కలిగింది. పిల్లల స్థిరమైన అభివృద్ధిపై అవగాహన పెంచడంలో యూనిసెఫ్ ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఆకలిని తొలగించడం, పిల్లల హక్కుల ఉల్లంఘన మరియు జాతి, ప్రాంతం లేదా మతం పట్ల వివక్షను తొలగించడం దీని లక్ష్యం. UNICEF యొక్క ప్రధాన లక్ష్యం ప్రపంచవ్యాప్తంగా ఉన్న పిల్లలను రక్షించడం మరియు మంచి విద్య, ఆహారం, పారిశుధ్యం, టీకాలు వేయడం మొదలైన ప్రాథమిక హక్కుల కు ప్రాప్యతను అందించడం. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత సహాయం అవసరమైన మరియు వారి జీవితాలు ప్రమాదంలో ఉన్న వ్యక్తులకు సహాయం చేయడానికి యూనిసెఫ్ స్థాపించబడింది. తరువాత 1953 లో, UNICEF ఐక్యరాజ్యసమితి యొక్క శాశ్వత ఏజెన్సీగా మారింది. 1946 లో, ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ బాలల అత్యవసర నిధి (UNICEF) కోసం ఈ రోజును ప్రకటించింది.

....ఆర్. శ్యామల,
ద్వితీయ సంవత్సర ఛాత్రోపాధ్యాయిని

భీమిలి డైట్ సమాచార స్రవంతి ఈ-మాస పత్రికను ఆదరిస్తున్న పాఠకులందరికి వందనాలు. మీయొక్క అమూల్యమైన అభిప్రాయములు తో పాటు మీ కలానికి పదును పెట్టి మీ అనుభవాలను, ఆలోచనలను, విద్యార్థులకిచ్చే ఆదర్శమును రచనల రూపంలో పత్రికకు పంపించవలసినదిగా కోరుచున్నాను. ఫౌండేషనల్ లిటరసి, మరియు న్యుమరసి పై ఇటీవల జిల్లా రిసోర్సు పర్సన్ల శిక్షణలో పాల్గొన్నవారు అనేకులు బాలగేయాలు రాసారు. వాటిని ప్రతి సంచికలో ప్రచురిస్తున్నాము. విద్యార్థులను కూడా గేయాలు, రచనలు, డ్రాయింగులు, జోక్స్, మొదలగు ప్రక్రియలలో ప్రోత్సహించి పంపించవలసినదిగా కోరుచున్నాము. ..........ఎడిటర్.




విశాఖపట్నం ఉమ్మడి జిల్లా స్థాయి కళా ఉత్సవ్ పోటీలు జిల్లా విద్యా శిక్షణ సంస్థ, భీమునిపట్నం నందు *డిసెంబర్ 11, 12 తేదీలలో జరుగును.* ఈ పోటీలు క్రింది తెలిపిన విధంగా పది కేటగిరీలలో బాలురకు, బాలికలకు వేరువేరుగా జరుగును.

1. Vocal Music — Classical
2. Vocal Music — Traditional Folk
3. Instrumental Music — Percussive
4. Instrumental Music — Melodic
5. Dance — Classical
6. Dance — Folk
7. Visual Arts (2-dimensional)
8. Visual Arts (3-dimensional)
9. Indigenous Toys and Games
10. Drama (Solo Acting)

ప్రతి క్యాటగిరీకి ఒక పాఠశాల/కళాశాల నుండి ఒక బాలిక, ఒక బాలుడు మాత్రమే పాల్గొనవలెను. ఈ పోటీలకు 9, 10, 11 మరియు 12 తరగతుల విద్యార్థులు మాత్రమే అర్హులు.

భీమిలి డైట్ లో డిశంబరు 11 వ తేదీన జరుగు పోటీలు:

1. Instrumental Music — Percussive
2. Instrumental Music — Melodic
3. Dance — Classical
4. Dance — Folk
5. Visual Arts (2-dimensional)
6. Visual Arts (3-dimensional

డిశంబరు 12 వ తేదీన జరుగు పోటీలు :

1. Vocal Music — Classical
2. Vocal Music — Traditional Folk
3. Indigenous Toys and Games
4. Drama (Solo Acting)

దిగువున గల QR Code ను స్కాన్ చేసి గూగుల్ ఫారం లో పోటీలలో పాల్గొనే విద్యార్థుల పేర్లను రిజిస్ట్రేషన్ చేయవలెను. పోటీలకు హాజరయ్యేటప్పుడు విద్యార్థులు ఎస్కార్ట్ టీచర్ తో పాటు తమ రెండు పాస్పోర్ట్ ఫోటోలు, ఆధార్ కార్డు, పేరెంట్స్ మరియు హెడ్మాస్టర్ డెకరేషన్ల ను తీసుకురావలెను.

జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం పొందిన వారు *డిసెంబర్ 14, 15 తేదీలలో విజయవాడ* నందు జరుగు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనవలసి ఉన్నది. అందులో గెలుపొందిన వారు *జాతీయస్థాయి పోటీలు జనవరి 9, 10 తేదీలలో న్యూఢిల్లీ* నందు హాజరు కావలసి ఉన్నది. అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, విశాఖపట్నం జిల్లాల ఉన్నత పాఠశాలల, హైస్కూల్+ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఇందుల జతపరిచిన గైడ్ లైన్స్ ను పరిశీలించి, తనుగుణంగా సిద్ధపడవలెను. ఎక్కువ పాఠశాలల నుండి విద్యార్థులను కళా ఉత్సవ్ కు ప్రోత్సహించవలసిందిగా కోరుచున్నాము. గూగుల్ ఫామ్ ను ప్రతి విద్యార్థికి ఒకసారి చొప్పున పూర్తి వివరాలతో నింపవలెను. పోటి తేదిలలో ఉదయం 9 గంటలకు డైట్ భీమునిపట్నం కు హాజరు కావలెను.

**Last date for Entries; 08.12.2023.**

...... శ్రీ ఎల్. సుధాకర్, ప్రిన్సిపాల్,
డైట్, భీమునిపట్నం, విశాఖపట్నం జిల్లా.




# జవాబు చెప్పు బహుమతి పట్టు

జవాబు చెప్పు బహుమతి పట్టు అనే వినూత్న కార్యక్రమం అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం బీబీపట్నం గ్రామ మందలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఎన్ అప్పారావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.




ప్రతిరోజు పాఠశాల ప్రార్థన సమయంలో జనరల్ నాలెడ్జి మరియు కరెంట్ అఫైర్స్ నుండి ఒక ప్రశ్న అడగడం జరుగుతూ ఉంటుంది. సరైన సమాధానం చెప్పిన విద్యార్థికి వెంటనే బహుమతిని ప్రధానం చేయడం జరుగుతుంది. దీనిపై ఆసక్తి చూపిస్తున్న విద్యార్థులు సరైన సమాధానం చెప్పడానికి సిద్ధపడడం కోసమని గ్రంథాలయాన్ని సంపూర్తిగా వినియోగిస్తున్నట్టు ప్రధాన ఉపాధ్యాయుడు చెప్పారు. ఈ కార్యక్రమం గురించి ముందుగానే పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ శ్రీ ఆకుల కిషోర్ గుప్తా గారికి వివరించి, తల్లిదండ్రుల సమావేశంలో ఈ అంశం చర్చించిన పిదప విద్యార్థుల్లో పఠనాసక్తిని, విజ్ఞాన సముపార్జన ఆసక్తిని పెంచడం కోసం ఈ కార్యక్రమం అవసరమని నిర్ణయించి, అవసరమైన బహుమతులు గ్రామస్తులే సమకూర్చడానికి నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి ముగ్ధుడైన పాఠశాల పూర్వ విద్యార్థి శ్రీ గొంది సిద్దు 20 వేల రూపాయల విలువైన సౌండ్ సిస్టమును ఈ కార్యక్రమ నిర్వహణ కోసం పాఠశాలకు బహుకరించారు. 2023 జూన్ నెలలో జిల్లా కలెక్టర్ శ్రీ రవి పట్టణ శెట్టి సుభాష్ గారు నిర్వహించిన ప్రధానోపాధ్యాయుల సమీక్ష సమావేశంలో విద్యార్థులందు పఠనాసక్తిని మరియు గ్రంథాలయ వినియోగం పెంపొందించడానికి చర్యలు తీసుకోవాలని సూచించిన మీదట ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు ప్రధానోపాధ్యాయుడు శ్రీ అప్పారావు తెలిపారు.



ఆటలంటే మాకు ఇష్టం
ఆడే పాడే పిల్లలం
ఆటలంటే మాకు ఇష్టం
ఉల్లాసంగా ఆడేస్తాం
చదువులంటే మాకు ఇష్టం
ఆడుతూ పాడుతూ చదివేస్తాం
పాటలంటే మాకు ఇష్టం
ఉత్సాహంగా పాడేస్తాం.
ఊయలు అంటే మాకు ఇష్టం
ఆనందంగా ఊగేస్తం
తినడం అంటే మాకు ఇష్టం
ఆస్వాదిస్తూ తినేస్తాం
గంతులు అంటే మాకు ఇష్టం
ప్రపంచాన్ని మరచి గెంతేస్తాం
నవ్వులంటే మాకు ఇష్టం
కల్మషం లేకుండా నవ్వేస్తాం
ప్రేమలంటే మాకు ఇష్టం
లోకాన్ని మరిచేలా ప్రేమిస్తాం.

..ఆళ్ల వరప్రసాద్, నర్సీపట్నం.

# మన చిన సూరి పద్యాలు



శ్రీ చిన సూర్యనారాయణ, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు.

**1157ఆ.**
మేలు చేయు వాడు మేటిగా నిలిచేది
చేసినట్టి మేలు చెప్పనపుడె
మేలుపొందు వాడు మెప్పును పొందేది
చెప్పు కొనిన నాడె చిన్న సూరి

**1158ఆ.**
మరణమొందినపుడు మహిలోన హితులేడ్చు
జననమొంది నపుడు జనని యేడ్చు
బ్రతుకు నప్పుడైన బంధుమిత్రులకును
చింత పంచబోకు చిన్న సూరి

**1159ఆ.**
మంచి సంఘమునకు మంచు సమానము
చల్లబరిచి నిల్పు శాంతి గతిని
చెడు సమాజమునకు చిచ్చు స్వరూపము
చేయు నాశనమ్ము చిన్న సూరి

**1160ఆ.**
మదిని పుట్టి యున్న మంచి యాలోచన
స్నేహితుండు కన్న చేయు మేలు
చిత్తమందు చేరు చెడ్డ తలంపుయె
చేటు వైరి కన్న చిన్న సూరి

**1161ఆ.**
దాగి యుంది చెడ్డ ధరలోప లంతట
మంచి కూడ యుంది మనుజులందు
ఎంచలేక జనత యిబ్బంది పడుచుండె
చెడ్డ మంచి యేదో? చిన్న సూరి

**1162ఆ.**
నరక శక్తి ముందు నారాయణుండోడ
సత్యభామ లేచి సంహరించె
పురుషు డోడి నపుడు పుడమిలో నెప్పుడు
స్త్రీయె రక్ష నిచ్చు చిన్న సూరి

**1163ఆ.**
నవ్య పర్వదినము దివ్య దీపావళి
వెల్గులు వెదజల్లు వీధులన్ని
మట్టి ప్రమిద లమ్మె మనుజుని గృహములో
చీకటెపుడు? తొలుగు చిన్న సూరి

**1164ఆ.**
కడు పవిత్రమైన కార్తీక మాసమ్ము
మంచి నిండి యున్న మానవులకె
కలగదే ఫలమ్ము క్రౌర్యపు జనులకు
చేటె దినములన్ని చిన్న సూరి

**1165ఆ.**
పూజ కన్న మిన్న పుస్తక పఠనమ్ము
గర్భ గుడికి మిన్న గ్రంథ గృహము
పాత్తమందు కలదు మొత్తము జ్ఞానమ్ము
చేత పట్టి చూడు చిన్న సూరి

**1166ఆ.**
చందనమ్ము కన్న చల్లని జనుడేడి?
మానవత్వమున్న మనుజుడతడు
చందమామ కన్న చక్కని నరుడేడి?
చిత్త శుద్ధి యతడు చిన్న సూరి

**1167ఆ.**
పాముకేమి తెలుసు పగబట్టి చంపుట
కక్ష యెరుగబోదు కాళనాగు
పగయు కక్ష రెండు జగతిలో నేర్చుట
చెల్లు మానవునికె చిన్న సూరి

**1168ఆ.**
మదము నిప్పు కణము మదినెల్ల కాల్చియు
చెరుపు ప్రగతి నంత చిచ్చు పెట్టి
ఈర్ష్య విషపు చుక్క యెదనెల్ల మాడ్చియు
చెరుపు ప్రతిభనంత చిన్న సూరి

**1169ఆ.**
దేశ శక్తి చాట ధీరులై పదుగురు
పొరుగు వారి తోటి పోరుచుండ
దేశ భక్తి చాట దీక్షతో పోరులు
చేతులన్ని కలుపు చిన్న సూరి

**1170ఆ.**
ఆడి యోడినంత నదియు నోటమి కాదు
ఆటనాడు తీరు మేటి యైన
ప్రతిభను కొలిచేది ఫలితమొక్కటి కాదు
చేసిన కృషి కూడ చిన్న సూరి

**1171ఆ.**
వేలమంది యున్న విజ్ఞాన వంతులు
లక్షమంది యున్న లక్ష్య ఘనులు
కోటి మంది యున్న కోవిద గణములు
చెరుపు నొక్క ఖలుడు చిన్న సూరి

**1172ఆ.**
ఆశ మదిని త్రొక్కి యణచి వేయుచు నుండ
బాధ యెట్లు తొలగు? మేధ నుండి
కోరిక హృది నెక్కి కుదుపు వేయుచు నుండ
చింత యెట్లు తొలగు? చిన్న సూరి

**1173ఆ.**
మాటనుండవచ్చు మనుజుని కోపమ్ము
మనసునుంచరాదు మలినమేది
మాట నందు కాదు మమకారమేదైన
చిత్తమందునుంచు చిన్న సూరి

**1174ఆ.**
దైవ పూజ చేయ ధరలోన మనుజుడు
కొన్ని చోట్ల వెదకి కొలుచుకొనును
మనుజ సేవ చేయు జనులకై దేవుడు
అన్నిచోట్ల వెదకు చిన్న సూరి

**1175ఆ.**
తప్పు చేసి పొందు గొప్ప వైభోగము
అప్పు చేసి తినిన పప్పు కూడు
ఎప్పుడైన చేటె యప్పుడు వెంటాడు
చెప్పుకొనని బాధ చిన్న సూరి

**1176ఆ.**
చెడ్డ జనులకైన చేయగలము బోధ
నీతి మంచి ప్రజకు నేర్పగలము
ముఖ్య విషయమైన మూర్ఖ మానవులకు
చెప్పతరము కాదు చిన్న సూరి

**1177ఆ.**
తనకు తానె యెరుగ ఘనమైన నీ ఖ్యాతి
సంఘమెల్ల నిన్ను సత్కరించు
నీకు నీవె చాట నిజమైన నీ కీర్తి
చీత్కరించవచ్చు చిన్న సూరి

**1178ఆ.**
దారము దృఢమైన దండలో నెన్నడు
విరులు రాలిపోవు వేరుకావు
బంధము నిజమైన బ్రతుకులోనెప్పుడు
చెలిమి కూలిపోదు చిన్న సూరి

**1179ఆ.**
ప్రాణభీతి చేత పథ్యమ్ము చేయగా
తీపి యుప్పు మాని తినిన జనులు
పాపభీతి యనిన పట్టింపు లేదాయె
చెడును మానకుండె చిన్న సూరి

**1180ఆ.**
ధర్మ పొరుడెపుడు ధనముకు లొంగక
ఎంచుకొనును వాడు మంచి దొరను
గొప్ప మనుజు డెపుడు కులమత మెంచక
ఎన్నుకొను ప్రభువును చిన్న సూరి

# REVIEW ON TOY-PEDAGOGY

Toy based pedagogy helps to children to improve critical thinking, creativity, and express their expressions freely, developing their problem-solving capacity this method is giving chance to divergent thinking, learning by doing, experimental and experiential learning,



NEAP 2020 highly emphasized toy-based pedagogy and activity-based learning, it has referred including approach, so that the learning, it has referred as inclusive approach, so that the learner can relate what is taught in the class with the multiply prescription of the realities and experiences toys and games are centre of the curriculum, which helps in simplifying and clarifying the new concepts and skills in joyful manner. By using toys, games and puppets in teaching learning process teacher able to adopt innovative and flexible pedagogies. Not only Foundational stage it helps to the age group of 3 to 18 years children for exploring, imagining and improve ability of the expressing their views in an innovative perception.

Whatever suggestions and innovative changes were given by the NEP 202 our state adopting many things, we proudly saying that (AP) our state is the first to adopting many innocent and resources full programs in our educational system.

Our state inference every teacher should undergo training on inclusive and equitable education. ED Dept. Provide platform for teachers to train their students and meet the diverse and extensive needs of all students Govt. enable the teachers to lay specialized instruction methods and toy-based strategies for the learner with unique requirements.

As a part of this implementation in education system programs has been conducting like foundational literacy and Numeracy -120 days training program for PP1, PP2 dealing Anganwadi teachers on toy-based pedagogy. Other than these who are dealing higher grade students those teachers trained how to improve 21st century life skills through activity based on play way method etc., Regarding this in our DIET, we are giving more importance to toy pedagogy. Our student teachers in calculating multi-level tasks and innovative pedagogy in their teaching practice classes. Implementation of toy pedagogy in their curriculum, students learning improving, and involving all the students in the learning process. We and our student teachers involving preparing innovative and creative learning material in our DIET. I have brought limited material here due to long journey and delicacy of the material. Each and every subject we can teach through shadow puppets show with a very low cast material, other craft work also using to better understanding to the concepts.

Our local Etikoppaka toys also helpful to children to learn simple to complex, concrete to abstract of different concepts.

I would like to refer here father of child pedagogy John Heinrich Pestology- He forced on developing the holistic potential of children through sensory activities rather than bookish knowledge as well as Madam Maria Montessori also given more important to training of sensory organs. She had referred "the child's soul with is pure and very sensitive requires our most delicate care" to train them.

Toys and games play key role in founding the direct experience in the children rather than remaining methods. If strongly register in the minds they can't forget throughout their life. Now extending circumstances we must brought up our students as global citizens, so we should concentrate and train them to experimental and experimental learning toy pedagogy and play based methods of teaching more prime method to reach our country needs and full fill life of the future generations.



The National Curriculum Framework 2023 has promoting equitable and quality education for all students. So, that it's Enlighted Arts, Inter- disciplinary methods in teaching. Toy -Based pedagogy and play way method in foundational and preparatory stage. Regarding this NCERT had conducted Regional Conference on Toy-Based pedagogy for foundational and preparatory stage. RIE Mysore had conducted, for initiation and better implementation of Toy-Based pedagogy in the states different South Indian States Exhibition and Workshops had conducted for the sharing of ideas and skills among the shapes

**HARINI PETA**
**MSc, M.A, M.A, M.Ed., PGDGC, (PhD),**
**Lecturer, DIET, Bheemunipatnam.**

कला उत्सव (2023-24) KALA UTSAV (2023-24)



# జిల్లా స్థాయి కళా ఉత్సవ్ District Level Kala Utsav

## విశాఖపట్నం ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలు

**on 11th & 12th December 2023**

కళా ఉత్సవ్

జిల్లా విద్యా శిక్షణ సంస్థ, భీమునిపట్నం, విశాఖపట్నం జిల్లా.










**11-12-2022**

1. INSTRUMENTAL MUSIC- PERCUSSIVE
2. INSTRUMENTAL MUSIC-MELODIC
3. DANCE –CLASSICAL
4. DANCE –FOLK
5. VISUAL ARTS – ( 2 Dimensional)
6. VISUAL ARTS -(3 Dimensional)

**12-12-2022**

7. VOCAL MUSIC –CLASSICAL
8. VOCAL MUSIC – TRADITIONAL FOLK
9. Indigenous Toys and Games
10. DRAMA –(SOLO ACTING)

కళా ఉత్సవ్

పత్రిక పై మీ అభిప్రాయాలు పంపవలసిన చిరునామా:

ఎడిటర్,
భీమిలి డైట్ సమాచార స్రవంతి,
ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణా సంస్థ,
భీమునిపట్నం,
విశాఖపట్నం జిల్లా
ఆంధ్రప్రదేశ్ - 531163

# భీమిలి డైట్ సమాచార స్రవంతి

PRIVATE CIRCULATION ONLY